క్లుప్తంగా

అయ్యప్పస్వామి భక్తులకు విరాళం



నగదు అందజేస్తున్న ఎమ్మెల్యే సాయి

ఆదోనిరూరల్: మండలంలోని పెద్దహరివాణం గ్రామానికి చెందిన అయ్యప్పస్వామి భజన మండలి బృందానికి ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి శుక్రవారం రూ.51 వేల విరాళం అందించారు. ఆయన మాట్లాడుతూ దైవభక్తిని ప్రోత్సహిస్తూ విరాళం అందజేసినట్లు చెప్పారు. మాలధారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. గురుస్వామి సిద్ధప్ప, వైఎస్సార్‌సీపీ నాయకుడు గోవర్ధన్‌రెడ్డి, అయ్యప్పస్వామి మాలధారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులతో ఉపాధ్యాయుడు

కౌతాళం: జాతీయస్థాయి డాడ్జ్‌బాల్ పోటీలకు బదినేహాల్ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు హెచ్‌ఎం హరినాథ్‌రావు, వ్యాయామ ఉపాధ్యాయుడు నరసింహరాజు తెలిపారు. శుక్రవారం ఎంపికైన విద్యార్థులు షేక్షావలి, మారెప్పను ఉపాధ్యాయులు సన్మానించారు. వారు మాట్లాడుతూ హర్యానా రాష్ట్రం గోహనాలో జరిగే జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటారని చెప్పారు.

అయోధ్య అక్షితల పంపిణీ



ఆదోనిలో అక్షితలు అందజేస్తున్న కునిగిరి నీలకంఠ

ఆదోనిఅర్బన్: పట్టణంలోని కిలిచినపేట ప్రాంతంలో శుక్రవారం అయోధ్య రామాలయం నుంచి వచ్చిన అక్షితలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కునిగిరి నీలకంఠ, ఆదూరి విజయ కృష్ణ, జిందేసాయికుమార్ పాల్గొన్నారు.

ఊరూరా పింఛన్ల పండుగ



వగరూరులో పింఛన్లు అందుకున్న వృద్ధులు

మంత్రాలయం: ఊరూరా పింఛన్ల పండుగ కొనసాగుతోంది. పింఛన్‌దారులకు రూ.3 వేలు చొప్పున చేతికి అందుతుండటంతో సర్వత్రా పండగ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో శుక్రవారం మండలంలోని వగరూరు గ్రామంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి పింఛన్లు పింపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో సర్పంచులు, వలంటీర్లు పింఛన్లు పంపిణీలో నిమగ్నమయ్యారు. పెద్దమొత్తంలో ఫించన్లు రావడంతో లబ్ధిదారులు వేడుక చేసుకుంటున్నారు. అలాగే నూతన పింఛన్లు సైతం రావడంతో పల్లెల్లో హర్షం వ్యక్తమవుతోంది.

వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలి

కోసిగి: యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ మంత్రాలయం తాలుకా బాగ్ కన్వీనర్ సి. వినోద్‌కుమార్ కోరారు. శుక్రవారం స్థానిక బాలుర ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఖలీల్ అహ్మద్ సమక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి పురస్కరించుకుని జాతీయ యువజన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వివేకానంద చిత్ర పటాపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారికి బహుమతులు అందజేశారు. నాయుడు, వీరేష్, ఉసే ని, నరేంద్ర, మర్రిస్వామి, వెంకటేష్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల సారథి జగనన్న



మహిళకు సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిరూరల్: సంక్షేమ పథకాల సారథి సీఎం జగనన్న అని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దతుంబళం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రతి గడపను సందర్శించి ప్రజలతో ఎమ్మెల్యే మాట్లాడి పథకాల అమలు, సమస్యల గురించి తెలుసుకున్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబునాయుడు 600 హామీలు ఇచ్చి వాటిని అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు నేనున్నాననే భరోసా కల్పించి, పథకాలు అందజేసి అండగా నిలిచారని కొనియాడారు. వివిధ పథకాల ద్వారా గ్రామస్తులకు రూ.27,33,46,000 నేరుగా వారి ఖాతాల్లో జమ చేశారన్నారు. అలాగే గ్రామంలోని పేదలకు జగనన్న కాలనీలో 303 పట్టాలు ఇచ్చామని చెప్పారు. ఎస్సీ కాలనీలో రూ.35 లక్షలు పంచాయతీ నిధుల ద్వారా సీసీ రోడ్లు, రూ.15 లక్షలతో తాగునీటి పైపులైన్ వేయించామని, బీసీ, మైనార్టీ కాలనీల్లో ఉపాధి హామీ పథకం ద్వారా రూ.70 లక్షలతో సీసీ రోడ్డు వేయిస్తామన్నారు. సచివాలయం నిధుల ద్వారా రూ.20లక్షలతో ఎస్సీ కాలనీలో డ్రెయినేజీ, సీసీ రోడ్లు వేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. రెండు రైతు భరోసా కేంద్రాలు రూ.40 లక్షలతో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రూ.20 లక్షలతో, రూ.75 లక్షలతో రెండు సచివాలయాలను ప్రారంభ దశలో ఉన్నాయన్నారు. గ్రామంలో రూ.1.90 లక్షలతో జలజీవన్ మిషన్ పథకం కింద పైపులైన్ వేసి ఇంటింటికీ కుళాయి వేయాలని ఆదేశించారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా గెలిపించుకుందామని కోరారు. ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, సర్పంచ్ ఉచ్చప్ప, బసవరాజ్, ఎంపీటీసీ లక్ష్మీశివరాజ్, మౌలా, ఉప సర్పంచ్ తిక్కయ్య, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారి రమేష్, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ కామాక్షి తిమ్మప్ప, వీరశైవ లింగాయత్ డైరెక్టర్ దేవిశెట్టి మంజుల, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శ్రీలక్ష్మి, ఎంపీపీ దానమ్మ పంపాపతి, నాయకులు హనుమంతరెడ్డి, నరసప్ప, స్వరూపరాజు, వన్నూరువలి, మత్తయి నాగరాజు, గఫూర్, బాషా, రహంతుల్లా, కేశవ, గంగన్న, నాగరాజుగౌడ, ఖాసీం, చిన్నహనుమంతు, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా పాలన



మాట్లాడుతున్న వై.సీతారామిరెడ్డి

మంత్రాలయం : రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని టీటీడీ బోర్డు సభ్యుడు వై.సీతారామిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని సుంకేశ్వరి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశారని కొనియాడారు. అందరికీ సామాజిక న్యాయం జరిగేందుకు అయన చేసిన కృషి అభినందనీయమన్నారు. జగనన్న పాలనలో రాజకీయంగా ఎదిగేందుకు ప్రతి వర్గానికి ప్రాధాన్యత ఇచ్చారని, ముఖ్యంగా మహిళలకు 50శాతం పదవులు కేటాయించి ఆదర్శంగా నిలిచారన్నారు. కార్యక్రమంలో వైఎస్సాసీపీ మండల కన్వీనర్ వై. భీమారెడ్డి, ఇన్‌చార్జ్ విశ్వనాథ్‌రెడ్డి, ఏపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల ఆల్‌ఫ్రెడ్ రాజు, జిల్లా అధ్యక్షురాలు కదిరికోట బతుకమ్మ, నవ్యాంధ్ర ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు అమరేష్, సీఐ శ్రీనివాసులు, ఎంపీడీఓ మణిమంజరి, తహసీల్దార్ చంద్రశేఖర్, ఎస్‌ఐలు వేణుగోపాల్‌రాజు, కిరణ్‌బాబు పాల్గొన్నారు.

నేడు పింఛన్ల పంపిణీ

ఆదోనిరూరల్: పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో నూతన పింఛన్లను ఎమ్మెల్యే సాయిప్రసాదరెడ్డి శనివారం పంపిణీ చేస్తారని ఎంపీడీఓ కార్యాలయ పరిపాలనాధికారి విజయశేఖర్ రావు ఓ ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో రూరల్ పరిధిలోని నూతన లబ్ధిదారులు హాజరై పింఛన్లను అందుకోవాలని కోరారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ఆదోనిఅర్బన్: శ్రీ మహాయోగి లక్ష్మమ్మ కో–ఆపరేటివ్ బ్యాంకు లిమిటెడ్ చైర్మన్ రాయచోటి రామయ్య ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ఆధ్యాత్మిక కేంద్రంలో 6, 7వ తరగతి విద్యార్థులకు జనరల్ క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆదోని, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వివిధ పాఠశాలల విద్యార్థులు 250 మందికి పైగా పోటీల్లో పాల్గొన్నారు. ఆరుగురిని క్విజ్ నిర్వహణకర్త ఆర్ ఎస్‌జీ రెడ్డి ఎంపిక చేశారు. కార్యక్రమ పర్యవేక్షకులుగా మేనేజర్ జి.మురళీకుమార్, డైరెక్టర్ ఆంజనేయులు, అతిథులుగా సి.భీమారెడ్డి ఎం.కృష్ణసృజన్, ఉదయ్, శేఖర్, పరమేష్ వ్యవహరించారు. మొదటిస్థానంలో ఆరేకల్ ఎంజీపీటీసీడబ్ల్యూ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని కె.లక్ష్మీదేవి, రెండో స్థానంలో కౌతాళం ప్రతిభ పబ్లిక్ స్కూల్ 7వ తరగతి విద్యార్థిని ఆఫ్రియారూహి, మూడో స్థానంలో ఆదోని భాష్యం–2 స్కూల్‌కు చెందిన 7వ తరగతి విద్యార్థిని బి.దీపికకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి



సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

ఆదోనిఅర్బన్: భారతీయ సనాతన ధర్మాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తిరుమల తిరుపతి దేవస్థానముల హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లాశాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వెంకటరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని ఇందిరానగర్ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో మంగళవారం ప్రారంభమైన ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం గోపూజ, కుంకుమార్చన కార్యక్రమాలతో ముగిశాయి. ధార్మిక సభలో ధర్మప్రచార మండలి సభ్యులు వి.శ్రీనివాసులురెడ్డి, ఎస్.భీమిరెడ్డి మాట్లాడుతూ ధర్మ ప్రచార పరిషత్ కార్యక్రమాలను సమాజంలోనికి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. ఆలయ ప్రధాన అర్చకులు ఎ.వి.రమణాచార్యులు, అర్చకులు, యతిరాజాచార్లుయు భక్తులకు గోవు, ధనుర్మాసం విశిష్టతలను వివరించారు. మాతా అనంతానంద గిరి ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. విశ్వ హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బసవన్నగౌడ, ఆలయ కమిటీ సభ్యులు రాముడు, చిన్న ఈరన్న పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి

ఆదోనిరూరల్: మున్సిపల్ ఇంజినీరింగ్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్, ఎన్‌ఎంఆర్‌లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.ఈరన్న, పట్టణాధ్యక్షుడు తిప్పన్న కోరారు. శుక్రవారం స్థానిక పంప్‌హౌస్ వద్ద మోకాళ్లపై నిలబడి ధర్నా చేపట్టారు. అంతకముందు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రభాకర్ టాకీసు, బీఎస్ టాకీసు, చిన్నమార్కెట్, చందాసాబ్ దర్గా, నిర్మల్ టాకీసు మీదుగా మున్సిపల్ మెయిన్‌గేటు వరకు ర్యాలీగా వచ్చి మోకాళ్లపై కూర్చొని నిరసన తెలియజేశారు. మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సీఐటీయూ నాయకులు కర్రెప్ప, సోమన్న, అహ్మద్, మూర్తి, ఈరన్న పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



ఎల్లార్తిలో రైతుకు మంజూరైన మోటార్, పైపులు, పంపుసెట్

హొళగుంద: రైతు సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయమని ఎల్లార్తి గ్రామ సర్పంచ్ కురువ చాముండేశ్వరి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎస్కే గిరి అన్నారు. శుక్రవారం ఎల్లార్తిలో గ్రామానికి చెందిన రైతు లింగాయత్ చంద్రశేఖర్‌గౌడ్‌కు వైఎస్సార్ జలకళ కింద మంజూరైన మోటారు, పైపులు, పంపుసెట్టును లబ్ధిదారుడికి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద రైతుల పొలాల్లో ప్రభుత్వం బోర్లు వేసి సాగునీరు అందేలా చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గ్రామస్తులు శరబన్న, బసిశంకర్ తదితరులు ఉన్నారు.

మహిళకు గాయాలు

వెల్దుర్తి(కృష్ణగిరి): బైక్ చక్రంలో చీర కొంగు చిక్కుకోవడంతో లింగాలపల్లె అంగన్‌వాడీ కేంద్రం హెల్పర్ (ఆయా) దస్తగిరమ్మ తీవ్ర గాయాల పాలైంది. శుక్రవారం వెల్దుర్తిలో అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహిస్తున్న సమ్మెలో పాల్గొనేందుకు లింగాలపల్లె నుంచి దస్తగిరమ్మ బయలుదేరారు. వెల్దుర్తి రహదారిపై వెళ్తున్న బైక్‌ను లిఫ్ట్ అడిగి బయలుదేరారు. సిద్ధినగట్టు వద్ద చీర కొంగు బైక్ చక్రంలోకి ఇరుక్కొని కిందపడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే కర్నూలులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు.

అమ్మవారికి బంగారు గాజులు విరాళం

ఆలూరు: స్థానిక కోట వీధిలో కొలువుదీరిన సుంకుమ్మవ్వకు శుక్రవారం వైఎస్సార్‌సీపీ నాయకుడు బోయ ఆకుల ఎల్లప్ప, ఎల్లమ్మ దంపతులు కుటుంబసభ్యులతోకలిసి శుక్రవారం బంగారు గాజులను సమర్పించారు. తమ ఇలవేల్పు అమ్మవారికి నాలుగు తులాల బంగారంతో చేయించిన రెండు గాజులను అందించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

విజయవంతం చేయండి

ఆదోనిరూరల్: ఈనెల 12, 13వ తేదీల్లో జరిగే ఎస్టీయూ వజ్రోత్సవాలను విజయవంతం చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సి.నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ బి.మహాదేవప్ప, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్ర యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని పలు పాఠశాలల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. నాయకులు గోపాల్, సుధాకర్ బాబు, ఈరన్నగౌడ్ పాల్గొన్నారు.

పల్లె గడపకు నాణ్యమైన వైద్యం



ఓపీ కోసం వేచి ఉన్న మహిళలు



ఈసీజీ పరీక్ష చేస్తున్న వైద్యులు

కౌతాళం: జగనన్న ఆరోగ్య సురక్షతో గ్రామంలోనే నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయని తహసీల్దారు రామేశ్వర్‌రెడ్డి, ఎంపీడీఓ సుబ్బారాజు పేర్కొన్నారు. మండలంలోని ఎరిగేరి గ్రామంలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం ప్రారంభించారు. సర్పంచ్ గోవిందు అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో మొత్తం 213 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారని వైద్యాధికారి ఇమ్మానియల్ తెలిపారు. హైపర్‌టెన్షన్, డయాబెటిస్, హిమగ్లోబిన్, మలేరియా, టీబీ, డెంగ్యూ, యూరెన్ టెస్ట్, ఈసీజీ పరీక్షలు నిర్వహించారు. వైద్యులు దినేష్‌కుమార్, హితేష్‌రెడ్డి, వైష్ణవి, ఆప్తాల్మిక్ అసిస్టెంట్ మంజుల కార్యదర్శి యోగేశ్వర్‌రెడ్డి, గ్రామ ఇన్‌చార్జి నీలకంఠరెడ్డి పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దకడబూరు : స్థానిక ఎంఈఓ కార్యాలయ ఆవరణలో ఆపస్ మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్, డైరీలను ఎంఈఓలు సువర్ణల సునియం, రామ్మూర్తి శుక్రవారం ఆవిష్కరించారు. ముందుగా ఉపాధ్యాయులు ఎంఈఓలను శాలువ, పూలమాలలతో సన్మానించారు. అనంతరం ఎంఈఓలు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని సూచించారు. పదిలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు కృషి చేయాలని చెప్పారు.

భూ పట్టాల పంపిణీ

కౌతాళం: మండలంలోని బాపురం గ్రామంలో జగనన్న భూ హక్కు భూరక్ష పథకం కింద భూముల రీసర్వే పూర్తవడంతో రైతులకు 636 పట్టాదార్ పాసు పుస్తకాలు మంజూరయ్యాయి. వాటిని వైఎస్సార్‌సీపీ గ్రామ ఇన్‌చార్జ్ గురునాథ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. వీఆర్‌ఓ రామాంజనేయులుతో కలిసి ఆయన మాట్లాడుతూ రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని చెప్పారు. నాయకులు శ్రీనివాసరెడ్డి, అయ్యప్పరెడ్డి, రాఘవరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఓటు వేయడం ప్రాథమిక హక్కు



అవగాహన కల్పిస్తున్న దృశ్యం

హాలహర్వి: ప్రతి ఒక్కరూ ఓటు వేయడం ప్రాథమిక హక్కుగా పరిగణించాలని తహసీల్దార్ మల్లికార్జునస్వామి, ఎంపీడీఓ ఆంథోని సూచించారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని గూళ్యం గ్రామంలో ఈవీఎంల పనితీరుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఒక్క ఓటు ద్వారా రాజకీయ నాయకుల భవిష్యత్‌ను నిర్ణయించే అవకాశం ఉంటుందన్నారు.

అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు

దేవనకొండ: గ్రామాల్లో అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవని పత్తికొండ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి హెచ్చరించారు. ఆయన శుక్రవారం మండలంలోని కప్పట్రాళ్ల గ్రామంలో ప్రజలతో సమావేశమయ్యారు. డీఎస్పీ మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో గ్రామాల్లో వర్గవిబేధాలు, అల్లర్లు సృష్టిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ప్రజలందరూ కలిసిమెలిసి జీవించాలన్నారు.

ఆర్థిక సాయం

ఆదోనిఅర్బన్: పట్టణంలోని 19వ వార్డు ఆర్టీసీ కాలనీలో నివసిస్తున్న రసూల్‌బాషా అనారోగ్యంతో, దివాకర్‌నగర్‌కు చెందిన అమీర్‌బాషా పెరాలసిస్ కారణంగా ఆరోగ్యం క్షీణించి మృతి చెందారు. విషయం తెలుసుకున్న కాలనీవాసి శ్రీనివాసులు ఆచారి రెండు కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు.

అబద్ధాలకోరును నమ్మి మోసపోవద్దు



వృద్ధులకు పింఛన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

మంత్రాలయం/పెద్దకడబూరు: రాజకీయ లబ్ధి కోసం ఆరాటపడుతున్న అబద్ధాలకోరులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పెద్దకడబూరు మండలం ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యులు వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డితో కలిసి నూతన పింఛన్లు, రూ.3 వేలు పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. పింఛన్ల పెంపును పురస్కరించుకుని లబ్ధిదారులతో కలిసి కేక్ కట్ చేసి సంబరం చేసుకున్నారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబుకు పేదలపై ఇసుమంతైనా ప్రేమ లేదని గుర్తు చేశారు. కేవలం అధికార దాహంతో చంద్రబాబు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి లేనిపోనివి చెబుతున్నారని మండిపడ్డారు. పేదల సంక్షేమం కోసం ఏ ముఖ్యమంత్రి ఎంత సాయం చేశారో బేరీజు వేసుకోవాలని ప్రజలను కోరారు. గతంలో జన్మభూమి కమిటీలు డబ్బులు దండుకుని పింఛన్లు మంజూరు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. జగనన్న అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం అర్హతే ప్రామాణికంగా పింఛన్లు ఇస్తున్నారని చెప్పారు. అవినీతికి తావు లేకుండా పథకాల సొమ్ము లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తున్నారన్నారు. ప్రజలు పాలనలో వచ్చిన మార్పును గమనించాలని కోరారు. ప్రజల శ్రేయస్సు కోసం తపిస్తున్న జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంత్రాలయంలో ప్రజల దీవెనలతో మరోమారు ఎమ్మెల్యేగా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం మండలంలో కొత్తగా మంజూరైన 92 కొత్త పింఛన్లు, 7,637 పాత పింఛన్లు లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉరుకుంద ట్రస్టుబోర్డు సభ్యులు విజయేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ వీరేంద్రగౌడ్, ఈఓపీఆర్‌డీ జనార్దన్, నాయకులు గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే లక్ష్యం



మహిళలకు సంక్షేమ క్యాలెండర్లు అందజేస్తున్న ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి

పెద్దకడబూరు/మంత్రాలయం : పేదల సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పెద్దకడబూరు సచివాలయం–1లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యూత్ కమిటీ సభ్యుడు వై.ప్రదీప్‌కుమార్‌రెడ్డితో కలిసి ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని వివరించి, సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు నవరత్నాలను అందజేస్తున్నారని చెప్పారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం దోహదపడిందన్నారు. జిల్లా పశ్చిమ ప్రాంత నియోజకవర్గాల అభివృద్ధికి సచివాలయానికి రూ.40 లక్షలు చొప్పున నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పురుషోత్తంరెడ్డి, మండల కన్వీనర్ రామ్మోహన్‌రెడ్డి, ఎంపీపీ శ్రీవిద్య, జెడ్పీటీసీ రాజేశ్వరి, రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉరుకుంద ట్రస్టుబోర్డు సభ్యులు విజయేంద్రరెడ్డి, మాజీ ఎంపీపీ రఘురామ్, జేసీఎస్ కన్వీనర్ రవిచంద్రారెడ్డి, సర్పంచులు రామాంజనేయులు, చంద్రశేఖర్, డీఎల్‌డీఓ నాగేశ్వరరావు, ఎంపీడీఓ ప్రభాకర్, తహసీల్దార్ వీరేంద్రగౌడ్, నాయకులు గజేంద్రరెడ్డి, శివరామిరెడ్డి, నవీన్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీ నెరవేర్చిన జగనన్న



పింఛన్ సొమ్ము అందజేస్తున్న దృశ్యం



లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న వెల్లాల మధుసూదనశర్మ

ఆదోనిరూరల్: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటికే దాదాపుగా నెరవేర్చారని, ప్రస్తుతం పింఛన్ మొత్తాన్ని రూ.3వేలకు పెంచి మరోసారి చిత్తశుద్ధి ఏంటో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చాటి చెప్పారని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి శేషిరెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కల్లుపోతుల సురేష్ పేర్కొన్నారు. శుక్రవారం మేజర్ పంచాయతీ మండిగిరిలోని 300 మందికి పింఛన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం కూడా పింఛన్‌కు ఇంతటి ప్రాధాన్యత నిచ్చిన సందర్భాలు లేవన్నారు. నాయకులు ఉలిగప్ప, కడితోట ఈరన్న, తురువగల్ రాజు, దొమ్మరి లక్ష్మన్న పాల్గొన్నారు.

ఆదోనిఅర్బన్: పింఛన్ల పెంపు జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి వెల్లాల మధుసూదనశర్మ పేర్కొన్నారు. శుక్రవారం పంజరాపోల్ ప్రాంత ప్రజలకు పింఛన్ సొమ్ము పంపిణీ చేశారు. ముందుగా సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వచ్చే ఎన్నికలో మరోసారి జగనన్నను గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. నాయకులు రవికుమార్, అబ్రహం, అగ్గిరాముడు, సులోచనమ్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు



హెబ్బటంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు, ఎస్‌ఐ శ్రీనివాసులు

హొళగుంద: శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని ఆలూరు సీఐ వెంకటేశ్వర్లు హెబ్బటం ప్రజలకు సూచించారు. ఆయన శుక్రవారం హొళగుంద ఎస్‌ఐ శ్రీనివాసులుతో కలిసి హెబ్బటం, పెద్దగోనెహాళ్, ఎం.డీ హళ్లి, ఇంగళదహాళ్ తదితర గ్రామాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాలలో ఎన్నికలు నిర్వహించేందుకు తాగునీరు, మరుగుదొడ్లు, భవనాల పరిస్థితి, ఓటు వేసేందుకు వచ్చే దివ్యాంగులకు ర్యాంపులు ఉన్నాయా? లేవా తదితర వాటి గురించి అరా తీశారు. ఈ సందర్భంగా సీఐ హెబ్బటం గ్రామస్తులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా యువకులు, పెద్దలు అభివృద్ధి వైపు నడవాలన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సహకరించాలని కోరారు.